This Question Paper contains 4 Printed Pages.

**09T(A)**

# TELUGU

*(Second language)*

**Parts A and B**

**Time : 3 hours 15 minutes]** **[Maximum Marks : 80**

**సూచనలు :**

1. **Part - A** లోని ప్రశ్నలకు విడిగా సమాధాన పత్రంలో సమాధానాలు రాయాలి.
2. **Part - B** లోని ప్రశ్నలకు అందులోనే సమాధానాలు రాసి **Part - A** సమాధాన పత్రానికి జత చేసి ఇవ్వాలి.
3. మొదటి **15** నిమిషాలు ప్రశ్నా పత్రం చదువుకోవడానికి వినియోగించాలి.

---

## Part - A

***Time : 2 hours*** ***Marks : 60***

**I. అవగాహన – ప్రతిస్పందన** (**20** మార్కులు)

**1. కింది పద్యాన్ని చదివి ప్రశ్నలకు తగిన సమాధానాలు రాయండి.** **5×1=5**

ClassResult.in

పరహితము సేయు నెవ్వడు
పరమ హితుండగును భూతపంచకమునకున్
పరహితమె పరమ ధర్మము
పరహితునకు నెదురు లేదు పర్వేందుముఖీ !

**ప్రశ్నలు :**

(అ) "హితము" అనగా అర్థము ఏమి?

(ఆ) ఏది శ్రేష్ఠమైన ధర్మము?

(ఇ) పంచ భూతాలు అనగా ఏవి?

(ఈ) ఎవరికి ఎక్కడ ఎదురుండదు?

(ఉ) పరహితుడు వేటికి పరమహితుడవుతాడు?

2. **కింది పద్యాన్ని చదివి ప్రశ్నలకు తగిన సమాధానములు గుర్తించండి.** **5×1=5**

వినదగు నెవ్వరు చెప్పిన
వినినంత నే వేగపడక వివరింపదగున్
కనికల్ల నిజము తెలిసిన
మనుజుడెపో నీతిపరుడు మహిలో సుమతీ!

**ప్రశ్నలు :**

(అ) కల్ల అనగా అర్థము ఏమిటి?
(ఎ) నిజం (బి) కల
(సి) అబద్ధం (డి) కలత

(ఆ) విన్న తరువాత ఏమి చేయాలి?
(ఎ) వేగ పడాలి (బి) వేగపడకూడదు
(సి) వెళ్ళిపోవాలి (డి) కూర్చుండాలి

(ఇ) నీతిపరుడు అంటే ఎవరు?
(ఎ) అబద్ధం చెప్పేవాడు (బి) నిజం చెప్పేవాడు
(సి) మూర్ఖుడు (డి) దాత

(ఈ) ఈ పద్యం ఎవ్వరూ చెప్పిన ఏం చేయాలని చెప్తుంది?
(ఎ) వినాలి (బి) వినకూడదు
(సి) మరచిపోవాలి (డి) వెళ్ళిపోవాలి

(ఉ) ఈ పద్యం ఏ శతకం లోనిది?
(ఎ) వేమన (బి) సుమతి
(సి) తెలుగుబాల (డి) భాస్కర

ClassResult.in

3. **కింది పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5×1=5**

బహమనీ రాజ్యంలో గోల్కొండ ఒకటి. ఇది 16-17వ శతాబ్దం కాలం నాటిది. దీనిని పాలించిన రాజుల మాతృభాష ఉర్దూ. వీరు తెలుగు నేర్చుకొని తెలుగు భాషనెంతో ప్రోత్సహించారు. కుతుబ్ షాహీ వంశంలోని నాలుగవ రాజు మహమ్మద్ కులి కుతుబ్‌షా ఈ కాలంలో హైదరాబాదు నగరం కట్టబడింది. గోల్కొండను పాలించిన చిట్టచివరి రాజు అబ్దుల్ హసన్ కుతుబ్ షా ఎంతో ఉత్తముడు. ప్రజలను నిష్పక్షపాతంగా పాలించేవాడు. ప్రజల చేత "తానాషా" బిరుదును పొందాడు. "తానాషా" అంటే "మంచి రాజు" అని అర్థము. తానాషాను "తానీషా" అని కూడా అంటారు.

**ప్రశ్నలు :**

(అ) గోల్కొండ ఏ రాజ్యం లోనిది?

(ఆ) నేటి హైదరాబాదు నగరం ఎవరి కాలంలో కట్టారు?

(ఇ) గోల్కొండను పాలించిన చివరి రాజు ఎవరు?

(ఈ) మహమ్మద్ కులీకుతుబ్ షా బిరుదు ఏమిటి?

(ఉ) "తానాషా" అంటే అర్థము ఏమిటి?

**4. కింది పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5×1=5**

పొదుపు మానవ జీవితానికి అత్యవసరం. పొదుపు లేని మానవుడు దారం తెగిన గాలిపటం వంటివాడు. పొదుపు చేయకుండా అడ్డుపడే వాటిల్లో అతి ముఖ్యమైనవి కోరికలు. కోరికలు మానవుని మానసికంగా బలహీనుణ్ణి చేస్తాయి. పొదుపు అనేక విషయాలలో పాటించవచ్చు. ధనం, బలం, భాషణం మొదలగు వానిలో పొదుపు పాటించడం ద్వారా దేశాభివృద్ధిని సాధించగలం. పొదుపును నిర్లక్ష్యం చేస్తే అప్పులు చేయక తప్పదు. అప్పు చేయటం వలన మనం వ్యక్తిత్వాన్నే కోల్పోతాం.

**ప్రశ్నలు :**

(అ) పొదుపు లేని మానవుడు ఎట్టివాడు?

(ఆ) మానవుని జీవితానికి అత్యవసరం ఏది?

(ఇ) అప్పు చేయడం వలన మనము ఏమి కోల్పోతాము?

(ఈ) పొదుపు పాటించవలసిన ముఖ్య విషయాలేవి?

(ఉ) పొదుపు చేయకుండా అడ్డుపడేవి ఏవి?

ClassResult.in

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత** (40 మార్కులు) **6×3=18**

**(అ) కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

**5.** మాట తిరుగు లేని వారు ఎవరు? ఎందుకట్లా అని ఉంటారు?

**6.** చిమ్మ చీకటి రాత్రి శిథిలమై పోయింది అని కవి అనడంలో ఉద్దేశం ఏమిటి?

**7.** ధర్మం అంటే ఏమిటి? ఆపద్ధర్మం అంటే ఏమిటి? అన్నిటి కంటే ధర్మం ఎందుకు శ్రేష్ఠమైనది?

**8.** "ధనం మూలం మిదం జగత్" అన్న మాటలో వాస్తవం ఎంత? చర్చించండి.

**9.** ఎం.ఎస్. సుబ్బులక్ష్మి బాల్యం గురించి రాయండి.

**10.** కంచర్ల గోపన్నను రామదాసుగా పిలవడానికి కారణం ఏమిటి?

**(అ) కింది ప్రశ్నలకు పది వాక్యాలలో సమాధానాలు రాయండి.** **2×6=12**

**11.** "అవసరమైనప్పుడు చెప్పే మంచిమాట ఎంతో మంచి చేస్తుంది". ఈ పాఠం ఆధారంగా దీన్ని మీరు ఎలా సమర్థిస్తారు?

**(లేదా)**

మీరు ఎవ్వరిని ప్రత్యక్ష దైవాలుగా భావిస్తారు? ఎందుకు? మీ అభిప్రాయం రాయండి.

**12.** సంజయ రాయబారం పాఠం ఆధారంగా కౌరవ, పాండవుల స్వభావాలు వివరించండి.

**(లేదా)**

"కళ్యాణం" పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో వివరించండి.

(ఇ) కింది ప్రశ్నలలో **రెండింటికి** సమాధానాలు రాయండి.

**13.** మీరు చూసిన వివాహ ఘట్టాన్ని వర్ణిస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి.

ClassResult.in

**(లేదా)**

నాలుగు రోజులు సెలవు కోరుతూ మీ తరగతి ఉపాధ్యాయునికి లేఖ రాయండి.

**14.** శతక మాధురి పద్యాలు ఆధారంగా మనం అలవరుచుకోవలసిన మంచి గుణాల జాబితాను తయారు చేయండి.

**(లేదా)**

ఒక రంగంలో రాణించలేని వారు వేరే రంగంలో రాణించవచ్చు. దీనిపై మీ అభిప్రాయాలతో ఒక వ్యాసం రాయండి.

---

This Question Paper contains 4 Printed Pages.

**09T(B)**

# TELUGU

*(Second language)*

**Parts A and B**

**Time : 3 hours 15 minutes]** **[Maximum Marks : 80**

## Part - B

***Time : 45 minutes*** ***Marks : 20***

**సూచనలు :**

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి.
2. **Part-B** కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నా పత్రంనందే రాసి **Part-A** సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

**III. భాషాంశాలు (20 మార్కులు)** **20×1=20**

★ **క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాన్ని సూచించు అక్షరాన్ని ఎదురుగా ఉన్న బ్రాకెట్లలో గుర్తించండి.**

ClassResult.in

1. ప్రజలు <u>[illegible]</u>తో జీవించాలి. [ ]

   (గీత గీసిన పదానికి అర్థం తెల్పండి.)

   (A) నేర్పు (B) దాపరికం

   (C) తెలివిలేనితనం (D) పేదరికం

2. రాజ్యానికి <u>రాజు</u> ప్రజారంజకుడుగా ఉండాలి. [ ]

   (గీత గీసిన పదానికి పర్యాయ పదం గుర్తించండి.)

   (A) నాగరికుడు, నృసింహం (B) మానవుడు, దానవుడు

   (C) నృపతి, నృపాలుడు (D) అన్న, తమ్ముడు

3. త్రేతాయుగంలో <u>ధర్మం</u> నాలుగు పాదాల మీద నడిచింది. [ ]
(గీత గీసిన పదానికి వికృతి రాయాలి.)
(A) ఆకసం (B) దమ్మం
(C) ధర్మము (D) అధర్మం

4. హరిశ్చంద్రుడు <u>అసత్యం</u> ఎప్పుడూ మాట్లాడలేదు. [ ]
(గీత గీసిన పదానికి వ్యతిరేక పదం రాయండి.)
(A) పాపం (B) సత్యం
(C) నిజం (D) కీర్తి

5. న్యాయవాదులకు <u>చట్టం</u> గురించి అవగాహన ఉండాలి. [ ]
(గీత గీసిన పదానికి ప్రకృతి పదము గుర్తించండి.)
(A) శ్రావణం (B) శాస్త్రం
(C) చట్టం (D) శ్రావణి

6. దొంగ<u>లను</u>, పోలీసువారు వెంబడించారు. [ ]
(గీత గీసిన అక్షరము ఏ విభక్తికి చెందినది?)
(A) ప్రథమా (B) ద్వితీయా
(C) చతుర్థీ (D) పంచమీ

ClassResult.in

7. "<u>కృష్ణార్జునులు</u>" బావమరుదులు. [ ]
(గీత గీసిన పదంలోని సంధి ఏమి?)
(A) అకార సంధి (B) ఇకార సంధి
(C) ఉకార సంధి (D) సవర్ణదీర్ఘ సంధి

8. నెమలి పింఛం <u>అందంగా</u> ఉంది. [ ]
(గీత గీసిన పదం ఏ భాషా భాగమో గుర్తించండి.)
(A) నామవాచకం (B) సర్వనామం
(C) క్రియ (D) విశేషణం

9. ఏకవచన పదానికి ఉదాహరణ తెల్పండి. [ ]

(A) చెట్లు (B) పూలు

(C) పండ్లు (D) చెట్టు

10. "UUU" లు ఉన్న గణం పేరు [ ]

(A) 'న' గణం (B) 'జ' గణం

(C) 'మ' గణం (D) 'భ' గణం

11. పద్యపాదంలో మొదటి అక్షరాన్ని ఏమంటారు? [ ]

(A) యతి (B) ప్రాస

(C) జతి (D) భంగి

12. "న్యూయార్క్" లోని భవనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. [ ]

(ఇందులోని అలంకారం?)

ClassResult.in

(A) ఉపమ (B) ఉత్ప్రేక్ష

(C) అతిశయోక్తి (D) రూపక

13. "శార్దూలం" పద్యపాదంలో యతి స్థానం [ ]

(A) 12 (B) 11

(C) 14 (D) 13

14. "సీత పాట పాడగలదు" [ ]

(ఇది ఏ రకమైన వాక్యం?)

(A) విధ్యర్థక వాక్యం (B) సందేహార్థకం

(C) సామర్థ్యార్థకం (D) నిశ్చయార్థకం

15. వారు పొమ్మను వారు కాదు పొగబెట్టు వారు. [ ]

(గీత గీసిన పదం ఏ పురుషలో ఉందో తెల్పండి.)

(A) మధ్యమ (B) ప్రథమ

(C) ఉత్తమ (D) తృతీయ

16. ద్విగు సమాసానికి ఉదాహరణ గుర్తించండి. [ ]

(A) యథాశక్తి (B) రామలక్ష్మణులు

(C) ముక్కంటి (D) నూరుగురు కుమారులు

17. స్త్రీ లింగానికి ఉదాహరణ [ ]

(A) రాము (B) కృష్ణ

(C) రమేష్ (D) జానకి

18. రాజా పాఠశాలకు వచ్చి ఇంటికి వెళ్ళాడు. [ ]

(గీత గీసిన పదంలో క్రియ)

ClassResult.in

(A) సమాపక క్రియ (B) అసమాపక క్రియ

(C) నామవాచకం (D) సర్వనామం

★ ఈ క్రింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.

19. మాన్యులు ..........................................................................................

..........................................................................................

20. అనుచితం ..........................................................................................

..........................................................................................